TELTEL/2023/88710

# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

www.telanganamuchatlu.in

వరంగల్ సంపుటి : 3 సంచిక : 243 శనివారం 31 - 1 - 2026 పేజీలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in





## హార్వర్డ్ వర్సిటీలో

# సిఎం రేవంత్ శిక్షణ




**▸ వారం రోజుల సర్టిఫికెట్ కోర్సు పూర్తి**




తెలంగాణ ముచ్చట్లు

హైదరాబాద్,జనవరి 30 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలో ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీలోని కెన్నెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లోఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. లీడర్ షిప్ అనే కోర్సును పూర్తిచేసి సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని పొందారు. జనవరి 25న ఈ కోర్సు ప్రారంభమవగా జనవరి 30 వరకు అంటే వారం రోజుల పాటు నిర్వహించారు. ఈ కోర్సులో సీఎం రేవంత్‌తో పాటు 62 మంది కోహోర్ట్ విద్యార్థులు కూడా పాల్గొన్నారు. దాదాపు 20కి పైగా దేశాల నుంచి ప్రతినిధులు ఇందులో భాగస్వాములయ్యారు. అమెరికాలోని కేంబ్రిడ్జ్‌లో మైనస్ 24 డిగ్రీల తీవ్ర చలిలోనూ రేవంత్ రెడ్డి ఉదయం 7 గంటల

2 లో

## మహాత్మాగాంధీ

# 78 వర్ధంతి

**▸ రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించిన రాష్ట్రపతి,ప్రధాని**

**▸ మహాత్ముడికి నివాళి అర్పించిన చంద్రబాబు**






తెలంగాణ ముచ్చట్లు

న్యూఢిల్లీ, జనవరి 30 : మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా రాజ్ ఘాట్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీసహా పలువురు ప్రముఖులు గాంధీకి నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర

2 లో

# జనసంద్రమైన మేడారం

**- భారీగా తరలివచ్చిన భక్తులు - క్యూలైన్లలో గంటలతరబడి నిరీక్షణ**





తెలంగాణ ముచ్చట్లు

ములుగు,జనవరి 30 : మేడారం మహా జాతరలో సమ్మక్క, సారలమ్మలు గద్దెలనెక్కారు. ఈ నేపథ్యంలో ఆ వన దేవతలను దర్శించుకునేందుకు భక్తులు శుక్రవారం పోటెత్తారు. దీంతో భక్తులను కంట్రోలు చేయడం ఒకానొక దశలో తీవ్రంగా పరిణమించింది. ఇప్పటికే పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఈ జాతరకు హాజరై.. వన దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈనె 28న ప్రారంభమైన ఈ జాతర.. 31న ముగియనుంది. ఇంకో వైపు జాతరలో జరుగుతున్న పలు ప్రాంతాల్లో గురువారం రాత్రి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో భక్తులు తీవ్ర అసహనానికి లోనయ్యారు. అదే సమయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కూడా అక్కడే ఉన్నారు. ఆయన కారు

2 లో



## తెలంగాణలో ముగిసిన

# మున్సిపల్ నామినేషన్ల ఘట్టం

- భారీగా నామినేషన్లు వేసిన అభ్యర్థులు
- సాయంత్రం క్యూలో ఉన్న వారికి అనుమతి
- గజ్వేల్‌లో భారీ ర్యాలీ నిర్వహించిన ఎంపి రఘునందన్



తెలంగాణ ముచ్చట్లు

హైదరాబాద్, జనవరి 30:తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. ఆఖరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నామినేషన్‌ల దాఖలుకు గడువు మగియగా.. అప్పటికే క్యూలైన్‌లలో ఉన్నవారు నామినేషన్‌లు వేసేందుకు అనుమతించారు. శనివారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్‌ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3

2 లో

# తెలంగాణ ప్రాజెక్టులకు పాతర




- చంద్రబాబుతో దోస్తీతో ఎపికి లైన్ క్లీయర్
- నల్లమల సాగర్ ప్రాజెక్ట్ కోసం నాటకాలుడుతున్న రేవంత్
- ఇరిగేషన్ మీటింగ్ బాయ్‌కాట్ చేయడం ఒక్కటే మేలు
- రేవంత్‌ను ప్రజాక్షేత్రంలో ఎండగడతామన్న హరీష్ రావు

తెలంగాణ ముచ్చట్లు

హైదరాబాద్,జనవరి 30 : ఏపీ సీఎం చంద్రబాబుతో సీఎం రేవంత్‌రెడ్డి దోస్తీ కట్టి తెలంగాణకు అన్యాయం చేస్తున్నడని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. చంద్రబాబుతో దోస్తీ కోసం రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న రేవంత్‌రెడ్డిని తెలంగాణ సమాజం క్షమించదని అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి హరీష్‌రావు మాట్లాడారు. కేసీఆర్ హయాంలో కేంద్రానికి 10 డీపీఆర్‌లు పంపి ఏడు ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ఒక్క అనుమతి కూడా తేలేదని ఎద్దేవా చేశారు. 'ఢిల్లీ మీటింగ్‌కు వెళ్లేందుకు ఆదిత్యనాథ్ మినహా తెలంగాణ సోయి కలిగిన ఒక్క ఇంజినీర్ దొరకలేదా..?' అని హరీష్‌రావు ప్రశ్నించారు. మన తెలంగాణ నీళ్లను ఏపీకి తీసుకువెళ్లే కుట్ర ఇది. తెలంగాణ సోయి

2 లో

## ఐపిఎస్ అధికారిపై

# ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు

- క్షమాపణలు చెప్పాలని అధికారుల సంఘం డిమాండ్
- బేషరతుగా క్షమాపణలు చెప్పిన కౌశిక్ రెడ్డి



తెలంగాణ ముచ్చట్లు

హైదరాబాద్, జనవరి 30 : తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘానికి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఎవరినీ ఉద్దేశ్యపూర్వకంగా అన్న మాటలు కాదు.. మనో భావాలు దెబ్బతింటే క్షమాపణలు చెబుతున్నాను. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్బలంతో నాపై, నా కుటుంబం పై రాజకీయ కక్షకు తెగబడ్డారు. పోలీసులు, అధికారులు అంటే నాకు ఎంతో గౌరవం ఉంది. కానీ కొందరు.. మేము సమ్మక్క జాతరకు వెళు_న్న క్రమంలో అడ్డుకొని, తీవ్ర ఒత్తిడికి గురి చేశారు. ఆ ఫ్రస్టేషన్, ఒత్తిడిలో తెలియకుండా నోరు జారాను. అంతే తప్ప

2 లో



# తెలంగాణలో ఏమీ సాధించుకోలేక పోయాం

**- సమ్మక్క జాతరలో కవిత ఆవేదన**

2 లో

# కెసిఆర్‌కు సిట్ షాక్

- మరోమారు నోటీసులు జారీ
- ఫామ్‌హౌజ్ విచారణ కుదరదని స్పష్టీకరణ
- నందినగర్ ఇంట్లోనే విచారిస్తామని వెల్లడి
- ఆదివారం 3గంటలకు విచారణకు సిద్దంగా ఉండాలని నోటీస్
- న్యాయనిపుణులతో చర్చించి నోటీసులు ఇచ్చిన సిట్



తెలంగాణ ముచ్చట్లు

హైదరాబాద్, జనవరి 30 : ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. సిట్ అధికారులు శుక్రవారం మరోసారి ఆయనకు నోటీసులు ఇచ్చారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే కేసీఆర్‌ను విచారించాలని నిర్ణయించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు అందుబాటులో ఉండాలని తెలిపారు. కాగా, నిన్న( గురువారం) సిట్ అధికారులు కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి సిట్ అధికారులు వెళ్లి నోటీసులు అందజేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు విచారణకు అందుబాటు లో ఉండాలని నోటీసులో స్పష్టం చేశారు.

2 లో

# ఏప్రిల్ 19న మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష

తెలంగాణ ముచ్చట్లు

హైదరాబాద్,జనవరి30 : తెలంగాణ మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకొరకు ఇప్పటికే అడ్మిషన్ టెస్ట్ నోటిఫికేషన్ విడుదలైంది. ఆరవ తరగతినుంచి 10 వ తరగతి వరకు అడ్మిషన్లకు పరీక్ష నిర్వహించనున్నారు. జనవరి28 నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తుల స్వీకరణ మొదలైంది. ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఏప్రిల్ 19న మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష

2 లో

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
అనునిత్యం ప్రజల పక్షం
ఎడిటర్: [illegible]
తెలుగు దిన పత్రిక
శనివారం 31-1-2026



# కెసిఆర్‌కు సిట్ షాక్

మొదటిపేజీ తరువాయి

ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న కేసీఆర్ అభ్యర్థనను సిట్ తిరస్కరించింది. హైదరాబాద్ నందినగర్లోని నివాసంలో అందుబాటులో ఉండాలని కేసీఆర్ కు సూచించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరుకావాలని జనవరి 29న 160 సీఆర్ పీసీ కింద సిట్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఉండగా..బంజా రాహిల్స్ లోని నందినగర్ లో ఆయన నివాసంలో అధికారులు నోటీసులు అందించారు. జనవరి 30న మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరుకావాలని తెలిపారు. అయితే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విచారణకు హాజరుకాలేనని సిట్ అధికారులకు కేసీఆర్ లేఖ రాశారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లోనే విచారించాలని అధికారులకు సూచించారు. అలాగే భవిష్యత్ లోనే ఎలాంటి నోటీసులైనా..ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ అడ్రస్ కే పంపాలని విన్నవించారు. అయితే కేసీఆర్ వినతిపై న్యాయనిపుణులతో చర్చించిన సిట్ ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న అభ్యర్థనను తిరస్కరించింది. అలాగే ఫిబ్రవరి 1న మధ్యాహ్నం 3గంటలకు బంజారాహిల్స్ నందినగర్లోని కేసీఆర్ నివాసంలో విచారిస్తామని నోటీసు జారీ చేసింది. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు.

# తెలంగాణలో ఏమీ సాధించుకోలేక పోయాం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ముచ్చట్లు

ములుగు, జనవరి 30 : తెలంగాణ ఏర్పడిన తర్వాత 12 ఏండ్లలో ఏమీ సాధించుకోలేక పోయామని మాజీ ఎమ్మెల్సీ,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో వేటిని కూడా సంపూర్ణంగా సాధించుకోలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం కూడా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మేడారంలో సమ్మక్క, సారలమ్మను ఆమె దర్శించుకున్నారు. అంతకు ముందు గట్టమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిలువెత్తు బంగారాన్ని అందించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. అమ్మవార్లు వారి జాతి కోసం చేసిన పోరాటం చరిత్రాత్మకమని చెప్పారు. ఇవాళ తెలంగాణ జాతి కోసం అందరం నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. మన హక్కులను సాధించుకునేందుకు సమ్మక్క, సారలమ్మ స్ఫూర్తితో పోరాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. తల్లుల దయతో తెలంగాణ బాగుండాలని కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

# ఐపిఎస్ అధికారిపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

ఉద్దేశ్య పూర్వకంగా అన్న మాటలు కావు. నా మాటలతో ఎవరివైనా మనోభావాలు దెబ్బతింటే వారికి నా క్షమాపణలు తెలియజేస్తున్నాను. ఈ విషయంలో కొందరు పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని అందరిని వేడుకుంటున్నాను.' అని అభ్యర్థిస్తూ కౌశిక్ రెడ్డి వీడియో విడుదల చేశారు. గురువారం నాడు వీణవంకలోని స్థానిక సమ్మక్క సారలమ్మ జాతరకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కుటుంబ సమేతంగా వెళ్లారు. ఆ సమయంలో పోలీసులకు, కౌశిక్ రెడ్డికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సహనం కోల్పోయిన కౌశిక్ రెడ్డి.. ఐపీఎస్ అధికారిని మతం పేరుతో దూషించారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ఐపీఎస్ అధికారుల సంఘం.. కౌశిక్ రెడ్డి తీరును తీవ్రంగా ఖండించింది. ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని.. వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో స్పందించిన కౌశిక్ రెడ్డి.. పోలీసులకు క్షమాపణలు చెబుతూ ఎక్స్ వేదికగా వీడియో విడుదల చేశారు. తన వ్యాఖ్యల పట్ల వివరణ ఇచ్చారు. తన క్షమాపణల అనంతరం ఈ వివాదాన్ని ఇక్కడితో ముగించాలని కౌశిక్ రెడ్డి కోరారు. అయితే ఐపీఎస్ అధికారిపై బీఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఐపీఎస్ అధికారుల అసోసియేషన్ పేర్కొంది. మతం పేరుతో ఆరోపణలు చేయడం దారుణమని చెప్పుకొచ్చింది. కరీంనగర్ సీపీ గౌస్ ఆలంపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. విధుల్లో నిబద్ధతతో పనిచేస్తున్న అధికారిపై వ్యక్తిగత దాడి చేశారని అసోసియేషన్ మండిపడింది. మత మార్పిడుల ఆరోపణలకు ఎలాంటి ఆధారాలూ లేవని తెలంగాణ ఐపీఎస్ అధికారుల అసోసియేషన్ స్పష్టం చేసింది. ఈ ఘటన సివిల్ సర్వీస్ అధికారుల మనోబలాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని తెలిపింది. ఎమ్మెల్యే ప్రవర్తనపై తక్షణ విచారణకు డిమాండ్ చేసింది. ఎమ్మెల్యే నుంచి బహిరంగ క్షమాపణ కోరింది.

# మహాత్మాగాంధీ 78వ వర్ధంతి

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ ప్రముఖులు, రిటైర్డ్ అధికారులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు కూడా పాల్గొన్నారు. రాజ్‌గాట్‌లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను. ఆయన విలక్షణ వ్యక్తిత్వం, విజయాలు మన దేశస్థులకు ఎల్లప్పుడూ సరైన మార్గాన్ని చూపిస్తూ ప్రేరణగా ఉంటాయి. అభివృద్ధి చెందిన, స్వావలంబన భారతదేశం కోసం మన సంకల్పానికి ఆయన చిహ్నంగా నిలుస్తారని తెలిపారు. మహాత్మా గాంధీ జీవితం నిజాయితీ, సత్యాగ్రహం, అహింసా మార్గదర్శకలు మరియు సామాజిక న్యాయం కోసం చేసిన ప్రేరణాత్మక ప్రయత్నాలతో గుర్తింపు పొందింది. ఆయన వ్యక్తిత్వం మరియు విజ్ఞానం యువత, ప్రజలకి సామాజిక సమతా, దేశభక్తి మరియు స్వావలంబన పట్ల ప్రేరణగా నిలుస్తాయి. కార్యక్రమంలో గాంధీకి ప్రత్యేక పుష్పాంజలి, ప్రతిమలకు పూల మాలలు, స్మరణీయ ప్రసంగాలు మరియు సంగీత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. భక్తులు, స్థానికులు, పర్యాటకులు కూడా భాగస్వామ్యమై, గాంధీ జీవితం, సూత్రాలు గురించి అవగాహన పెంపొందించుకున్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్‌లో ట్వీట్ చేసారు. జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నాను. అహింసా విధానంతో కోట్ల మంది దేశప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వాతంత్య్రం సాధించారు. గాంధీజీ బోధనలైన సత్యం, అహింస, శాంతి, సేవ అనే సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ నిత్యం పాటించాలి.

# దానం అనర్హతపై స్పీకర్ విచారణ

## - కౌశిక్ రెడ్డి పిటిషన్ ఆధారంగా క్రాస్ ఎగ్జామిన్
## - సమయం కోరిన బిజెపి నేత మహేశ్వరెడ్డి
## - 18న విచారణకు హాజరు కావాలని గడువు

తెలంగాణ ముచ్చట్లు

హైదరాబాద్,జనవరి30 : పార్టీ ఫిరాయింపు కేసులో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ విచారణ పూర్తయ్యింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి వేసిన పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ చేపట్టారు. దానంపై అనర్హత వేటు వేయాలని పాడి కౌశిక్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి పిటిషన్‌లు దాఖలు చేశారు. ముందుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. దానం తరఫున న్యాయవాదులు కౌశిక్ రెడ్డిని క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. దానంపై పిటిషన్ ఎందుకు వేశారు?.. పార్టీ మారారని చెప్పేందుకు గల ఆధారాలపై పాడి కౌశిక్‌ను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తన వద్ద ఉన్న ఆధారాలను స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అందజేశారు. బీఆర్ఎస్ నుంచి దానం పోటీ చేసి ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందడం, ఆ తరువాత కాంగ్రెస్ నుంచి సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేయడం, దానం ప్రచార ఫొటోలు, వీడియోలు.. దానం కాంగ్రెస్ కండువా వేసుకున్న ఫొటోలను స్పీకర్ ముందు ఉంచారు పాడి కౌశిక్ రెడ్డి. దీంతో స్పీకర్ ఎదుట పాడి కౌశిక్ రెడ్డి విచారణ ముగిసింది. ఇక, దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై సాక్ష్యాలను అఫిడవిట్ రూపంలో దాఖలు చేశారు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి. మహేశ్వర్ రెడ్డి తరఫు న్యాయవాదులు.. స్పీకర్ ముందు హాజరయ్యారు. దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించేందుకు ఎవిడెన్స్ అఫిడవిట్‌ను పొందుపరిచానని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తాను వ్యక్తిగతంగా హాజరుకాలేనని ఆయన తెలిపారు. వ్యక్తిగతంగా హాజరు కావాలంటే సమయం కావాలని విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 20 తరువాత సమయం ఇస్తే తాను విచారణకు వ్యక్తిగతంగా హాజరవుతానని అఫిడవిట్‌లో మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. దీంతో బీజేపీ పిటిషన్‌పై ఫిబ్రవరి 18న స్పీకర్ విచారించనున్నారు. ఇక, పార్టీ ఫిరాయింపుల కేసు కీలక దశకు చేరుకుంది. ఇప్పటివరకూ పది మంది ఎమ్మెల్యేలపై ఆరోపణలు రాగా.. ఎనిమిది మందికి సంబంధించిన విచారణ పూర్తి అయ్యింది. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి విచారణ జరగాల్సి ఉండగా... దానంను స్పీకర్ విచారించారు. దానం చెప్పే విషయాలను స్పీకర్ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. గతంలో ఎనిమిది మంది ఎమ్మెల్యేల విచారణ సమయంలోనూ ఇదే జరిగింది. విచారణ సమయంలో ఏ పార్టీలో ఉన్నారనే విషయాన్ని ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలను స్పీకర్ ప్రశ్నించగా.. వారంతా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని సమాధానం ఇచ్చారు. ఇక దానం నాగేందర్ కూడా మొన్నటి వరకు తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, అవసరమైతే ఉపఎన్నికకు వెళ్లేందుకు సిద్ధమని ప్రకటించారు. అయితే గత రెండ్రోజులుగా దానం యూటర్న్ తీసుకున్న పరిస్థితి. తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని, పార్టీకి ఇంకా రాజీనామా చేయలేదని చెప్పుకొచ్చారు. స్పీకర్ తనపై అనర్హత వేటు వేస్తే.. ఉప ఎన్నికకు సిద్ధమని దానం పదేపదే చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# నాంపల్లి ఫర్నీచర్ షాప్ అగ్నిప్రమాదం

## - కంటతడి పెట్టిస్తున్న మృతుడి ఫోన్ కాల్ ఆడియో
## - రక్షించాలంటూ వేడుకున్న ఇంతియాజ్

తెలంగాణ ముచ్చట్లు

హైదరాబాద్, జనవరి 30 : నాంపల్లి ఫర్నీచర్ షాపులో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ నెల 24న షాపులోని సెల్లార్‌లో చెలరేగిన మంటల్లో చిక్కుకుని ఐదుగురు మరణించారు. ఈ హృదయ విదారక ఘటనకు సంబంధించి ఒక బాధితుడి కాల్ రికార్డింగ్ ఆడియో లీకైంది. మృతుల్లో ఒకరైన ఇంతియాజ్ అనే యువకుడు.. అగ్ని ప్రమాదం సంభవించిన తర్వాత తన స్నేహితుడికి ఫోన్ చేసి, రక్షించమని వేడుకున్నాడు. తాను మంటల్లో లోపల చిక్కుకున్నట్లు, బయటకు రావడానికి ఏమీ కనిపించడం లేదని స్నేహితుడికి చెప్పాడు. అందులోంచి బయటకు రావడానికి అన్ని దారులు మూసుకుపోయాయని ఫోన్లో చెప్పాడు. తనతోపాటు పిల్లలు కూడా ఉన్నట్లు తెలిపాడు. ప్రస్తుతం ఇంతియాజ్‌కు సంబంధించిన ఈ ఆడియో వైరల్ అవుతోంది. ప్రాణాలు కోల్పోవడానికి కొద్ది సేపటి ముందు కాల్‌లో అతడి ఆవేదన అందరినీ కలిచివేస్తోంది. చివరి క్షణాల్లో బాధితుల వేదన కూడా రికార్డయ్యింది. ఘటనకు సంబంధించి.. సెల్లార్‌లోని ఫర్నీచర్ షాపులో మంటలు చెలరేగి, భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో లోపల ఉన్న ఐదుగురు అందులో చిక్కుకుపోయారు. చుట్టూ పొగ, మంటల ధాటికి బయటికి రాలేకపోయారు. బయటికొచ్చే ఏ మార్గం లేకపోవడంతో అందులోనే ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అందరూ బయటికొచ్చేశారు. లోపల గార్డు యాదయ్య కుమారులు ప్రణీత్, అఖిల్ ఉండిపోయారు. వారిని కాపాడేందుకు ఉస్మాన్ ఖాన్, ఆయన భార్య బేబి, ఇంతియాజ్ వెళ్లారు. చివరకు ఈ ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.

# ఏప్రిల్ 19న మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష

మొదటిపేజీ తరువాయి

నిర్వహించనున్నారు. మోడల్ స్కూళ్లలో ప్రవేశ పరీక్ష రాయాలనుకునే విద్యార్థులు ఓబీసీలు రూ.200లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగ విద్యార్థులు రూ.125 లు పరీక్ష ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ 19న ప్రవేశ పరీక్ష రెండు దఫాలుగా నిర్వహిస్తారు. ఉదయం 10గంటల ఉంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆరవ తరగతి విద్యార్థులకు, 7తరగతినుంచి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2గంటలనుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రవేశపరీక్ష నిర్వహించనున్నారు.

# దేశ చరిత్రలో నిర్మలా సీతరామన్ ఓ చరిత్ర

## - వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్‌తో ఆమె రికార్డు
## - బిజెపి కార్యక్రమంలో ఎంపి పాకా సత్యనారాయాణ

విజయవాడ,జనవరి 30 : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం దేశ చరిత్రలో రికార్డు కానుందని బీజేపీ రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ వ్యాఖ్యానించారు. ఆమె అనుభవాన్ని, ఒకే ప్రభుత్వం పట్ల ప్రజలకున్న నమ్మకాన్ని తెలియజేస్తోందని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ప్రజల ఆశలకు అనుగుణంగా ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారని చెప్పుకొచ్చారు. విజయవాడలో బీజేపీ వారధి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పాకా సత్యనారాయణ హాజరై మాట్లాడారు.

# తెలంగాణ ప్రాజెక్టులకు పాతర

మొదటిపేజీ తరువాయి

ఉన్న ఒక్క ఇంజినీర్ దొరకలేదా..? దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు చేస్తున్నారు. పోనుపోను అంటూనే మీటింగ్‌లకు అటెండ్ కావడం ఏమిటి..? తెలంగాణ నీటి హక్కులను గంపగుత్తగా ఏపీకి అప్పజెప్పడమే మీ చర్చల లక్ష్యమా..?' అని ప్రశ్నించారు. సమైక్య పాలనలో మనకు నీటి వాటాల్లో తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ.. నేడు మరో చారిత్రక ద్రోహం చేస్తున్నదని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. ఇవాళ్టి ఇరిగేషన్ మీటింగ్ ద్వారా రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు తెలంగాణకు మరణశాసనం రాయబోతున్నదని చెప్పారు. పోలవరం నల్లమలసాగర్ విషయంలో రేవంత్ ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం ఏపీకి సహకరిస్తున్నది. ఆ కుట్రల తీరును ఒకసారి గమనించండి. పోను పోను అనుకుంటూనే ్ర÷ళివంత్ రెడ్డి నాడు డిల్లీ మీటింగ్‌కు వెళ్ళాడు. ఎజెండాలో లేదంటూనే బనకచర్లపై చర్చ జరిపాడు. పెట్టబోను అంటూనే సంతకంపెట్టి తెలంగాణ నదీ జలాల హక్కులను కాలరాశాడు. వేయను అంటూనే కమిటీవేసి ఏపీ జలదోపిడీకి రెడ్ కార్పెట్ వేశాడు. టెండర్ చివరి తేదీ అయిపోయాక సుప్రీంకోర్టుకు వెళ్ళి నల్లమలసాగర్ ప్రాజెక్టుకు పరోక్షంగా అంగీకారం తెలిపాడు. పసలేని రిట్ వేసి పరిపూర్ణంగా నల్లమలసాగర్‌కు మద్దతు ప్రకటించాడు' అని రేవంత్ కుట్రలను వెల్లడించాడు. చంద్రబాబుకు రేవంత్ గురుదక్షిణ చెల్లిస్తున్నడు. ఏపీ ఒత్తిడితో ఇవాళ జరుగుతున్న ఢిల్లీ మీటింగ్‌లో ఇంజినీర్లు పాల్గొంటున్నారు. ఇది పేరుకు జలవివాదాల మీటింగ్ కానీ, మన 200 టీఎంసీల నీటిని గంపగుత్తగా తరలించుకుపోయే నల్లమలసాగర్ అనే ప్రాజెక్టుకు సంబంధించిన కుట్ర. ఇలాగే గతంలో కేంద్ర జలశక్తి శాఖ నిర్వహించిన సమావేశంలో ఏపీ ఈ ప్రాజెక్టునే ఏకైక ఎజెండాగా ముందుపెట్టింది. ఇప్పుడు కూడా ఏపీ పాలకులు నల్లమలసాగర్ లింకు ప్రాజెక్టునే తెరమీదకు తెచ్చి చర్చ చేస్తున్నరు' అని హరీష్‌రావు విమర్శించారు. కేసీఆర్ హయాంలో గోదావరిలో 400 టీఎంసీలకు కేంద్రం నుంచి అనుమతులు తెచ్చారు. గోదావరి మీద 10 డీపీఆర్‌లు పంపి.. 7 ప్రాజెక్టులకు అనుమతులు సాధించారు. రెండేళ్లలో ఒక్క డీపీఆర్ పంపింది లేదు. ఒక్క అనుమతి తెచ్చింది లేదు. వార్ధా, కాళేశ్వరం మూడు టీఎంసీలకు సగం అనుమతులు వస్తే, పూర్తి చేయకుండా డీపీఆర్‌లు వాపస్ చేసింది. రేవంత్‌రెడ్డి పాలనలో డీపీఆర్‌లు వాపస్ వచ్చిన పరిస్థితి. నువు మన డీపీఆర్‌లు వాపస్ తెచ్చుకుంటవు, నల్లమలసాగర్‌కు జెండా ఊపుతవు. అలాంటి చంద్రబాబుతో దోస్తీ కట్టి, తెలంగాణకు తీరని అన్యాయం చేసేందుకు సిద్ధమైన రేవంత్ రెడ్డీ నిన్ను

తెలంగాణ సమాజం క్షమించదు' అని హరీష్‌రావు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నీటిని ఒడిసిపట్టింద్రని, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి విడిచిపెట్టిండని హరీష్‌రావు మండిపడ్డారు. ఏపీ పాలకులతో కలిసి తెలంగాణకు జలద్రోహం చేస్తున్నడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి దుర్మార్గాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని హెచ్చరించారు. కేసీఆర్ పాలన గురించి ఎకనామిక్ సర్వే రిపోర్టే స్పష్టం చేసింది. తెలంగాణ అద్భుతమైన ప్రగతి సాధించింది. రెండు కోట్ల 20 లక్షల ఎకరాలు మాగాణిగా మారింది. కాళేశ్వరం, మిషన్ కాకతీయ ద్వారా అద్భుతమైన ఆయకట్టు వచ్చింది. కాళేశ్వరం ద్వారా 17 లక్షల 823 ఎకరాల స్థిరీకరణ, మిషన్ కాకతీయ ద్వారా పదిహేను లక్షల ఎకరాల ఆయకట్టు సాధ్యమైంది. 32 లక్షల ఎకరాల ఆయకట్టు బీఆర్ఎస్ సాధించింది' అని మాజీ మంత్రి చెప్పారు. 'బీజేపీ నేతలు బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇప్పటికైనా నోరు పారేసుకోవడం మానుకుంటే మంచిది. కేంద్రంలోని మీ ప్రభుత్వమే తెలంగాణ ప్రగతిపథాన్ని వివరించింది. కళ్లు తెరవండి అనవసరంగా బీఆర్ఎస్ మీద నోళ్లు పారేసుకోకండి' అని హరీష్‌రావు బీజేపీ నేతలకు హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఢిల్లీ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేయాలని డిమాండ్ చేశారు. పాలకులకు ఢిల్లీకి, దావోస్‌కు తిరగడమే తప్ప పాలన మీద దృష్టి లేదని విమర్శించారు. బీఆర్ఎస్ సేద్యంపై దృష్టిసారిస్తే, రేవంత్ చోద్యం చూస్తున్నడని ఆరోపించారు.

# తెలంగాణలో ముగిసిన మున్సిపల్ నామినేషన్ల ఘట్టం

మొదటిపేజీ తరువాయి

వరకు గడువు విధించారు. కాగా ఫిబ్రవరి 11న రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరగనుంది. మొత్తం 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 13న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదులకు రాష్ట్ర ఎన్నికల సంఘం 'టీఈ పోల్' మొబైల్ యాప్ ఏర్పాటు చేసింది. వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులకు అవకాశం కల్పించినట్టు ఎస్ఈసీ తెలిపింది. చివరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. సాయంత్రం 5 గంటలకు నామినేషన్ గడువు ముగియగా.. అప్పటి వరకు క్యూలైన్‌లో ఉన్న వారిని నామినేషన్ వేసేందుకు అనుమతించారు. శనివారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఫిబ్రవరి 3 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. అదే రోజు ్ర÷నైల్ అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తుంది ఈసీ. మొత్తం 2,996 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తుండగా.. 8203 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఓట్ల కౌంటింగ్ కోసం 136 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 3 వరకు విత్ డ్రాలు నిర్వహించి అదే రోజు అభ్యర్థులకు గుర్తులను కేటాయిస్తారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో 48 గంటల ముందే ప్రచారం ముగుస్తుంది. అంటే వచ్చే ఫిబ్రవరి 9వ తేదీన ప్రచారం బంద్ అవుతుంది. ఈ లెక్కన అభ్యర్థులు కేవలం ఆరు రోజులు మాత్రమే ప్రచారం చేయాల్సి ఉంటుంది. చివరిరోజు గజ్వేల్‌లో బిజెపి అభ్యర్థి నామినేషన్‌లో మెదక్ ఎంపి రఘునందన్ రావు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

# కెసిఆర్‌కు నోటీసులపై బిఆర్ఎస్ నిరసన

మొదటిపేజీ తరువాయి

చేశారు. బూటకపు కేసులు, విచారణలు పక్కనపెట్టి ముందు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పనులపై దృష్టి సాధించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడు ఇగ్బాల్ పాషా, ప్రశాంతి నగర్ ఉప సర్పంచ్ ఎర్రబడి శ్రీను, శ్రీకాంత్ నాయక్, మాజీ సర్పంచులు తాదూరి రజాక్, కోరం చంద్రశేఖర్, పొదిలి వెంకటాచలం, బీఆర్ఎస్ మండల నాయకులు రాజావరపు మురళి, కల్లుగడ్డ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రమైన మేడారం

మొదటిపేజీ తరువాయి

అద్దాలతో పాటు స్థానిక షాపులను భక్తులు ధ్వంసం చేశారు. అలాగే భక్తుల రద్దీని నియంత్రించడంలో పోలీసులు నిర్లక్ష్యం వహించారని.. వారంతా వీవీఐపీలు, పోలీస్ కుటుంబాల సేవల్లో అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారంటూ విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో జాతరకు వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ్ర÷ళిదారం ఉత్సవాల్లో భాగంగా బుధవారం.. సారలమ్మ, గురువారం.. సమ్మక్కలు గద్దెపైకి చేరుకున్నారు. దీంతో మేడారం జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతమై నట్లయింది. గురువారం అర్ధరాత్రి నుంచి వనదేవతలకు భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. గురువారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, జువెల్ ఓరమ్ మేడారం విచ్చేసి.. గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ జాతరకు వీఐపీలు, వీవీఐపీలు భారీగా తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సారథ్యంలో 25 మంది ఐపీఎస్‌లు అక్కడి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరుపుకునే ఈ జాతరకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది మేడారం తరలివస్తున్నారు.

# హార్వర్డ్ వర్సిటీలో సిఎం రేవంత్ శిక్షణ



మొదటిపేజీ తరువాయి

నుంచి సాయంత్రం 6 గంటల వరకు తరగతులకు హాజరయ్యారు. కేస్ స్టడీలు, గ్రూప్ డిస్కషన్లు, కన్సల్టేటివ్ వర్క్‌లతో కూడిన ఇంటెన్సివ్ ప్రోగ్రామ్‌లో భాగంగా అధికారం, నాయకత్వం, సంఘర్షణలు, అనిశ్చితి వంటి అంశాలపై శిక్షణ పొందారు. ప్రోగ్రామ్ ముగిసిన సందర్భంగా హార్వర్డ్ అధ్యాపకులు రేవంత్ రెడ్డితో పాటు మిగిలిన 62 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అయితే భారతదేశ చరిత్రలో అధికారంలో ఉండగానే హార్వర్డ్ నుంచి ఈ రకమైన సర్టిఫికెట్ పొందిన తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రికార్డ్ సృష్టించారు.

# పెళ్లి పేరుతో వేధింపులు..అవమానాలు

మొదటిపేజీ తరువాయి

కాల్ చేయమని చెప్పడం, ఎవరితోనో మాట్లాడుతున్నావంటూ రాజేందర్ ఆమెను వేధించడం మొదలుపెట్టాడు. అతని వేధింపులు తట్టుకోలేక అనిత తన తల్లిదండ్రులతో చెప్పి బాధపడింది. రాజేందర్ పద్ధతి నచ్చక, తమ కూతురుని అతడికి ఇచ్చి పెళ్లి చేయడం కుదరదని తేల్చి చెప్పారు. అయినా అనితను పెళ్లి చేసుకుంటానంటూ బతిమలాడుతూనే ఉన్నాడు. మరోవైపు అనిత తన క్లాస్‌మేట్ అయిన జబ్బార్ లాల్‌ని ప్రేమించడం మొదలుపెట్టింది. ఇద్దరూ పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకుందామని భావించారు. ఇటీవల జబ్బార్ కూడా మోసగాడని తేలింది. పెళ్లి చేసుకోవాలంటే డబ్బులు ఇవ్వాలని పదేపదే వేధించడం మొదలు పెట్టాడు. జబ్బార్ వేధింపులు తట్టుకోలేక మనస్తాపానికి గురైన అనిత ఈ నెల 27న రాజేందర్ కు ఫోన్ చేసి 'నువ్వు, జబ్బార్ నా జీవితంతో ఆడుకున్నారు, నన్ను వేధించారు, అవమానించారు, మీ వల్లనే నేను ఆత్మహత్య చేసుకుంటున్నా' అంటూ బాధపడింది. అనితకు ధైర్యం చెప్పాల్సిన రాజేందర్ నిర్లక్ష్యంగా 'చావు.. నీ ఇష్టం' అంటూ ఫోన్ కట్ చేశాడు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక



# "స్పర్శ" లెప్రసీ అవగాహన కార్యక్రమం

క్రోసూరు,**తెలంగాణ ముచ్చట్లు**: మన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా, కుష్టు వ్యాధి గ్రస్తుల పట్ల ఆయన చూపిన ప్రేమ మరియు సేవకు గుర్తుగా జనవరి 30 వ తేదీని కుష్టు వ్యాధి వ్యతిరేక దినంగా ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారులు జాఫ్రీన్, మహమ్మద్ షాద్, సిరి చందనలు పేర్కొన్నారు ఈ సందర్భంగా పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం లెప్రసీ అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జనవరి 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13, 2026 వరకూ 14 రోజులు పాటు క్రోసూరు మండలంలోని అన్ని గ్రామాల్లో అనుమానంగా ఉండి స్పర్శ లేని మచ్చల గూర్చి అవగాహన కల్పిస్తారని తెలిపారు ఈసందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ అనుమానంగా ఉన్న మచ్చలు ఉన్న ఎడల సమీపంలోని ఆరోగ్య కార్యకర్తను గాని సంప్రదించాలన్నారు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మల్టీ డ్రగ్ థెరపీ మందులు ఉచితంగా లభిస్తాయి అన్నారు కుష్టు వ్యాధి వ్యక్తుల పట్ల వివక్షతను అంతం చేయడం కుష్టి వ్యాధిగ్రస్తుల పట్ల గౌరవాన్ని కాపాడటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు ఈ కార్యక్రమంలో శివుడు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గోడ ప్రతులు ఆవిష్కరణ



క్రోసూరు, **తెలంగాణ ముచ్చట్లు** :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పల్నాడు జిల్లా గోడ ప్రతుల క్యాలెండర్ను శుక్రవారం పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం ముప్పాళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి పి రమాదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాలండర్లో ఉద్యోగులకు సంబంధించిన సమాచారం మరియు సెలవులు పొందుపరచటం ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు ఈ సందర్భంగా క్రోసూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు శిఖా శాంసన్ మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన బకాయిలు, 12వ పిఆర్సి, మధ్యంతర భృతి తదితర ఆర్థిక, ఆర్థిక సంబంధం లేని సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలన్నారు ఈ కార్యక్రమంలో కోసూరు యూనిట్ సంయుక్త కార్యదర్శి శివుడు, తదితరులు పాల్గొన్నారు

## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన

# మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు



జగ్గయ్యపేట / **తెలంగాణ ముచ్చట్లు** జనవరి 30 : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బంగారు కొట్ల సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా శ్రీరాం సుబ్బారావు మాట్లాడుతూమహాత్మా గాంధీ అహింసా మార్గం, సత్యాగ్రహ సిద్ధాంతాలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని పిలుపునిచ్చారు.



# పెనుగంచిప్రోలు అమ్మవారి పల్లకిల రంగుల మహోత్సవంలో నియోజకవర్గ

## - వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

జగ్గరిపోర్ట / **తెలంగాణ ముచ్చట్లు**:జగ్గయ్యపేట నియోజవర్గం లింగగూడెం గ్రామం జగ్గయ్యపేట పట్టణములోని రంగుల మండపం లో రంగుల మహోత్సవం పురస్కరించుకొని గత రెండు రోజులుగా అమ్మవార్ల సహదేవతలతో పెనుగంచిప్రోలు ఆలయానికి తిరిగి వెళ్లే మహోత్సవ కార్యక్రమంలో భాగంగా లింగగూడెం గ్రామానికి విచ్చేసిన సందర్భంగా శ్రీ గోపయ్య సామెత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారుల పల్లకిల ఉత్సవ కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో గ్రామంలో పార్టీ నాయకులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# జాతిపితకు నివాళులర్పించిన వాసవి స్వర్ణపూరి కపుల్స్ క్లబ్

(పొన్నూరు /**తెలంగాణ ముచ్చట్లు** : గుంటూరు జిల్లా,పొన్నూరు శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా నిడుబ్రోలు జడ్పీ పాఠశాలలో గాంధీజీ విగ్రహానికి, తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ మండపంలోని గాంధీ విగ్రహానికి వాసవి స్వర్ణపురి కపుల్స్ క్లబ్ ,వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవి స్వర్ణపురి కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ పాదర్తి సాంబశివరావు , సెక్రెటరీ పాదర్తి సుబ్బయ్య , ట్రెజరర్ వీఎన్ బాల శంకర్ పలువురు పాల్గొన్నారు...!



# జ్యోతుల నవీన్ ప్రమాణ స్వీకార సభను విజయవంతం చేయండి

## - గ్రామ గ్రామాన కూటమి నాయకులకు పిలుపునిచ్చిన మండల కన్వీనర్ పిల్లా చంటిబాబు

గోకవరం,**తెలంగాణ ముచ్చట్లు** :కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులుగా జ్యోతుల నవీన్ రెండవ సారి ప్రమాణ స్వీకారం ఆదివారం నాడు కాకినాడలో జరగనున్న నేపథ్యంలో గ్రామ గ్రామాన కూటమి నాయకులకు ఆహ్వానాలు అందుతున్నాయి. ఇందులో భాగంగా గోకవరం టిడిపి కన్వీనర్ పిల్లా అర్జున సారధి (చంటిబాబు) జ్యోతుల నవీన్ ప్రమాణ స్వీకార సభను విజయవంతం చేయాలని కూటమి నాయకులకు పిలుపునిచ్చారు. స్థానిక నాయకులను మర్యాద పూర్వకంగా కలిసి సభను విజయవంతం చేయాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా పిల్లా చంటిబాబు మాట్లాడుతూ వైసిపి అధికారంలో ఉన్నప్పుడు నారా చంద్రబాబు నాయుడు ని జిల్లాలో తిరగనివ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేసినప్పుడు అధినాయకుడికి నవీన్ వెన్నంటే ఉంటూ వైసిపికి ఎదురొడ్డి పోరాడాలని, రాష్ట్రంలోనే మొట్టమొదటిగా జ్యోతుల నెహ్రూ సారధ్యంలో అనేక పోరాటాలు జగ్గంపేట నియోజకవర్గం నుంచి ప్రారంభమైనవని అన్నారు. ప్రజా సమస్యల పై నవీన్ పాదయాత్ర సాగించి నియోజవర్గంలో ప్రజల మన్ననలను పొందరన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ మంగరౌతు రామకృష్ణ, టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మండిగ గంగాధర్, పాల్గొన్నారు.







# "జనం రిపోర్టర్ "క్యాలెండర్ ఆవిష్కరణ..

(పొన్నూరు,**తెలంగాణ ముచ్చట్లు** :గుంటూరు జిల్లా, పొన్నూరు తహసిల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ శుక్రవారం కార్యాలయంలో "జనం రిపోర్టర్ "2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాసే పత్రికలకు సమాజంలో అన్ని వర్గాల ఆదరణ మెండుగా ఉంటుందని అన్నారు. ఎప్పటికప్పుడు పారదర్శక నాణ్యమైన వార్తలు అందిస్తున్న స్థానిక "జనం రిపోర్టర్" పాల్ ను తహసిల్దార్ అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న పొన్నూరు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట రాంబాబు మాట్లాడుతూ జనం రిపోర్టర్ దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వివిధ పత్రికల ప్రతినిధులు పాల్గొన్నారు. తహసిల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ కు పొన్నూరు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున అధ్యక్షుడు తోట రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు...!

# "గాలింపు "పత్రిక సంపాదకుడు తోట రాంబాబుకు సన్మానం







(పొన్నూరు, **తెలంగాణ ముచ్చట్లు** :గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణానికి చెందిన "గాలింపు" పత్రిక సంపాదకుడు తోట రాంబాబు ను శుక్రవారం స్వర్ణపురి సంఘమిత్ర కార్యాలయంలో మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు, బీసీ నాయకులు మాకాని రమేష్, దళిత సంఘ నాయకుడు అక్కి దాసుజోసెఫ్ తో కలిసి స్వర్ణపురి సంఘమిత్ర అవార్డును ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాల మహాసభ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా పత్రిక రంగంలో విశేష సేవలందించిన తోట రాంబాబు ను స్వర్ణపురి సంఘమిత్ర అవార్డు ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు. తోట రాంబాబు మరికొందరు జర్నలిస్టులకు ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు సంఘమిత్ర సభ్యులతో పాటు పత్రిక ప్రతినిధులు పాల్గొన్నారు...!

# ప్రజా దర్బార్ తో ప్రజలకు చేరువగా ప్రభుత్వం

## - కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**తెలంగాణ ముచ్చట్లు**, కొత్తపేట :ప్రజలకు ప్రభుత్వాన్ని మరింత చేరువ చేసే కార్యక్రమమే ప్రజా దర్బార్ అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతులు, అభ్యర్థనలు స్వీకరించారు. ప్రజలు నేరుగా తనను కలుసుకుని తమ సమస్యలను తెలియజేయడానికి ప్రజా దర్బార్ కార్యక్రమం ఉపయోగపడుతుందని, ప్రజలు తమ దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 45 వినతులు అందాయి.






## చిన శంకర్లపూడిలో ఘనంగా కవల ఆవు దూడలు రామలక్ష్మణుల జన్మదిన వేడుకలు

**-పాల్గొన్న రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు**
**-టీడీపీ నేత మిరియాల శ్రీను ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు**
**-రైతు మిరియాల వెంకటరాజుని సన్మానించి అభినందించిన నాయకులు,రైతులు**
**- రామలక్ష్మణులని కుటుంబ సభ్యులుగా భావించి జన్మదిన వేడుకలు జరపడం అభినందనీయం**
**-సొసైటీ చైర్మన్ వరుపుల రామకృష్ణ,సర్పంచ్ మంతెన వెంకట రమణ,అడ్డాల త్రిమూర్తులు**


ప్రత్తిపాడు,**తెలంగాణ ముచ్చట్లు:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం చిన శంకర్లపూడిలో మిరియాల వెంకటరాజుకి చెందిన కవల ఆవు దూడలు రామ లక్ష్మణులకు గ్రామానికి చెందిన టీడీపి నాయకులు మిరియాల శ్రీను ఆధ్వర్యంలో రెండవ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బంధువులను,నాయకులను,రైతు లను ఆహ్వానించి వారి సమక్షంలో 10 కేజీల కేక్ కట్ చేసి రామ లక్ష్మణులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా విచ్చేసిన అతిథులకు వారు విందు భోజనం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,లంపకలోవ సొసైటీ చైర్మన్ వరుపుల రామకృష్ణ,ఉత్తరకంచి సర్పంచ్ మంతెన వెంకటరమణ,యువ నాయకులు యర్రాబత్తుల గోవిందు నాయుడు మాట్లాడుతూ కవల ఆవు దూడలను కుటుంబ సభ్యులుగా భావించి జన్మదిన వేడుకలను నిర్వహించిన రైతు వెంకటరాజు కుటుంబ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా రైతు మిరియాల వెంకటరాజు మాట్లాడుతూ మా రామలక్ష్మణులని ఆయురారోగ్యాలతో,నిండు నూరేళ్లు జీవించాలని దీవించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేస్తున్నన్నారు.ఈ జన్మదిన వేడుకల్లో లంపకలోవ సొసైటీ చైర్మన్ వరుపుల రామకృష్ణ,సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు,టీడీపీ నాయకులు దాట్ల అప్పన్నబాబు,అడ్డాల త్రిమూర్తులు,జువ్విన తిరుపతిరావు,పోలిశెట్టి శ్రీనివాస్,చక్కపల్లి నవీన్,సుంకర భవాని,కొప్పన నాని,ఏలూరు,టి రాయవరం




## మహాత్ముని ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

**- దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు గాంధీజీ**
**- వర్ధంతి కార్యక్రమంలో నివాళులర్పించిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం**

రామచంద్రపురం , **తెలంగాణ ముచ్చట్లు:**– జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, కూటమి నాయకులతో కలిసి మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ.. అహింస, సత్యం, త్యాగం అనే ఆయుధాలతో ప్రపంచానికే దిశానిర్దేశం చేసిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య సాధనలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన బోధించిన విలువలను నేటి యువత ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో గాంధీజీ సిద్ధాంతాలు మరింత ప్రాసంగికమని, సామాజిక సమానత్వం, శాంతి, నైతిక విలువల స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన వైస్సార్సీపీ శ్రేణులు


**తెలంగాణ ముచ్చట్లు,** కదిరి (శ్రీ సత్యసాయి జిల్లా): కదిరి నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయ కర్త బియస్. మక్బుల్ ఆదేశాలతో శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్బంగా వారి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లు అర్పించిన పట్టణ అధ్యక్షులు షేక్. బాబ్జాన్ మరియు వైస్సార్సీపీ శ్రేణులు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిల్లర్ లు మొరుపూరి రామ్ ప్రసాద్, షాను,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రమేష్ యాదవ్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిన్న రెడ్డెప్ప, ,పట్టణ యూత్ అధ్యక్షులు ఎన్. బాబా,కార్యదర్శి సాధఖ్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి చెన్నూరు గంగాధర్ ,నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు ఖాన్ మెహబూబ్, వైస్సార్సీపీ నాయకులు భాస్కర,కొండేపాలెం క్రిష్ట, మొఘల్ ఇర్ఫాన్, సమీర్ ఖాన్, జాబిఉల్లాహ్, కోటగస్తీ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింల అభివృద్ధికి ఎమ్మెల్యే ధూళిపాళ్ల కృషి




(పొన్నూరు,**తెలంగాణ ముచ్చట్లు** : గుంటూరు జిల్లా,పొన్నూరు షాదీ ఖానా నిర్మాణానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ కు పొన్నూరు ముస్లిం మైనార్టీలు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం 25 వ వార్డు షాదీ ఖానా వద్ద మీడియా సమావేశంలో మాట్లాడారు. గుంటూరు జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు షేక్ బాజీ సాహెబ్ మాట్లాడుతూ ముస్లింల అభివృద్ధికి ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మైనార్టీ వెల్ఫేర్ ద్వారా రూ.2.85 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు.పట్టణంలోని ముస్లిశీ సామాజిక అవసరాలకు సంబంధించిన అంశాలపై ఎమ్మెల్యే ధూళిపాళ్ళ కు చిత్త శుద్ధి కి ఇదే నిదర్శనం అన్నారు. పలువురు తెదేపా మైనార్టీ నాయకులతోపాటు మైనార్టీ మహిళలు పాల్గొన్నారు...!

## కిర్లంపూడిలో వైభవంగా లక్ష్మీ గణపతి వార్షిక కళ్యాణం



కిర్లంపూడి,**తెలంగాణ ముచ్చట్లు:**కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం కిర్లంపూడి సంత మార్కెట్లో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో వార్షిక కళ్యాణం వైభవోపేతంగా జరిగింది.ఆలయ ప్రధాన అర్చకులు బాదంపూడి ప్రసాద్ శర్మ సారధ్యంలో వేద పండితులు పిరాట్ల వెంకటశాస్త్రి పిరాట్ల సాయి,ఎలమంచిలి సిద్ధాంతి శాస్త్రోక్తంగా నిర్వహించారు.పుల్లా విశ్వనాథ్ కాశీ అన్నపూర్ణ దంపతులు పీటలపై ఆసీనులై కళ్యాణం కళ్యాణం జరిపించారు.కళ్యాణ వేడుకలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.భీష్మ ఏకాదశి పర్వదినం కావడంతో ఆలయంలో స్వామి అమ్మవార్లకు పంచామృతాభిషేకం, కుంకుమార్చన, దీపాలంకరణ వంటి సేవలు నిర్వహించారు. కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం,వేలంక, సింహాద్రిపురం తదితర గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి కళ్యాణం తిలకించి తీర్థప్రసాదములు స్వీకరించారు.



**బిజెపి పార్టీ జిల్లా మైనారిటీ మోర్చా ఇంచార్జ్ " షేక్. బిలాల్ " సారధ్యంలో**

## రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు కంటేటి. బ్రహ్మయ్యకు గౌరవ సత్కారం

తాడికొండ,**తెలంగాణ ముచ్చట్లు** : భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా మైనారిటీ మోర్చా ఇంచార్జ్ షేక్ . బిలాల్ సారధ్యంలో, నియోజకవర్గ పార్టీ నేతలతో కలిసి తాడికొండ నియోజకవర్గం, తాడికొండ గ్రామంలోని తన ఇంటి వద్ద , భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులుగా నియమితులైన కంతేటి. బ్రహ్మయ్యను నియోజకవర్గంలోని పార్టీ నేతలతో కలిసి షేక్. బిలాల్ ఆధ్వర్యంలో గౌరవప్రదంగా బుక్కేను అందజేసి, దుశ్శాలువతో ఘనంగా ఆయనను సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా షేక్ . బిలాల్ మాట్లాడుతూ, జీవితంలో మరెన్నో పదవులు అధిరోహించాలని, కార్యకర్త దగ్గర నుండి రాష్ట్రస్థాయి పదవులకు అర్హత సాధించడం బిజెపి పార్టీలో మంచి గౌరవంతో కూడిన పదవిని అలంకరింప చేయడం. ఆయన నిస్వార్ధమైన కృషికి ఫలితంగా భావిస్తూ, ఆయన ఎస్సీ, ఎస్టీ జాతికి అన్యాయం జరగకుండా చూడాలని గుర్తుచేస్తూ, అలానే పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ నాయకులు అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ మోర్చా కార్యదర్శి గోపిరాజు,కృష్ణ, డి. కొండలు, భారతీయ జనతా పార్టీ తాటికొండ మండలం మహిళా అధ్యక్షురాలు కే .శ్రీదేవి, మరియు బిజెపి పార్టీ తాడికొండ గ్రామ మహిళా అధ్యక్షురాలు షేక్. సాదియా, ఎం. కృపారావు తదితర ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంతేటి. బ్రహ్మయ్య పార్టీ నాయకులకు మరియు మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు షేక్. బిలాల్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఈనెల 31న స్వామివారి వార్షిక కళ్యాణం




అమృతలూరు **తెలంగాణ ముచ్చట్లు** : బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం అమృతలూరు మండల పరిధిలోని గోవాడ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత బాలకోటేశ్వర స్వామి వారి దేవస్థానంలో మాఘ పౌర్ణమి పురస్కరించుకుని స్వామివారి వార్షిక త్రయాహ్నిక దీక్షతో ఈనెల 31వ తేదీన స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం ఆలయ కార్య నిర్వహణ అధికారి మంతెన విఠల్ శ్రీనివాస్ వర్మ శుక్రవారం తెలిపారు.ఈ క్రమంలో శుక్రవారం ఉదయం 8.35 గం. లకు స్వామివారికి అమ్మవారికి మంగళ స్నానాలు,పెళ్లి కుమారుని,పెళ్లి కుమార్తె ని చేయుట, సాయంత్రం 6.30 గం.లకు ధ్వజారోహణ ప్రారంభం జరిగింది.కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ పావులూరి రమేష్ దంపతులు పాల్గొన్నారు.31న శనివారం ఉదయం 7.30 గం.లకు స్వామివారికి అభిషేకము,నిత్య బలిహరణ, రాత్రి 7.30 గం.లకు స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం,తదనంతరం అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు.ఫిబ్రవరి 1 వ తేది ఆదివారం ఉదయం 8.30 గం.లకు నిత్య బలిహరణ,గ్రామోత్సవం సాయంత్రం 6.30 గం.లకు నిత్య బలిహరణ,2 వ తేది సోమవారం ఉదయం 8.30 గం.లకు నిత్య బలిహరణ,పూర్ణాహుతి తదనంతరం వసంతోత్సవం, త్రిశూల స్నానం, సాయంత్రం 6.30 గం.లకు ద్వజ అవరోహణ జరుగుతుందన్నారు.పై కార్యక్రమంలో భక్తులందరూ కూడా పాల్గొని స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం తిలకించి స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించి స్వామి వారి కరుణాకటాక్షాలు పొందవలసిందిగా కోరారు.

## పెనుగొండ చెరుకువాడలో ఘనంగా అన్నదానం కార్యక్రమం

పెనుగొండ, జనవరి 30: పెనుగొండ పంచాయతీ పరిధిలోని చెరుకువాడ విఠ్టలేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం శ్రద్ధాభక్తులతో, ఘనంగా నిర్వహించారు. శ్రీ బింకాలాంబ గంగాలాంబ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టగా, పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.ఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లు పూర్తిచేసి, సంప్రదాయ పద్ధతిలో వంటకాలు సిద్ధం చేశారు. నాణ్యమైన పదార్థాలతో తయారుచేసిన అన్నప్రసాదాన్ని భక్తులకు క్రమబద్ధంగా వడ్డించారు. చిన్నా--పెద్దా తేడా లేకుండా భక్తులంతా అన్నప్రసాదాన్ని స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU



# గోదావరి పుష్కరాలకు భక్తులకు ఏ ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

**- నియోజకవర్గంలో ముఖ్యమైన ఆలయాల్లో పనులకు ప్రణాళికలు రూపొందించాలి**

**- పుష్కర ఘాట్ల అభివృద్ధికి పనులు మొదలుపెట్టాలి**


**- సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

కొత్తపేట,**తెలంగాణ ముచ్చట్లు** : 2027 గోదావరి పుష్కరాలకు కోట్లాదిగా తరలివచ్చే భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించడానికి ప్రణాళికలు రూపొందించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం వాడపాలెంలో హెడ్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. శ్రీనివాస్,దేవాదాయ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయ్ కుమార్ అధికారులతో పుష్కరాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రముఖమైన దేవాలయాలు ఉన్న నియోజవర్గం కొత్తపేట అని కోనసీమ తిరుమల వాడపల్లి, మందపల్లి, పలివెల, ర్యాలి, వానపల్లి, చింతలూరు మొదలైన ఆలయాలు ఇక్కడ ఉండటంతో కోట్లాదిగా భక్తులు తరలి రానున్నారని అందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. దేవాదాయ శాఖ నిధులతో దేవాలయాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, అందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు.అలాగే పుష్కర ఘాట్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నూతనంగా నిర్మించాల్సిన ఘాట్లను గుర్తించి త్వరగా పనులు మొదలు పెట్టాలని సూచించారు. సిజిఎఫ్ ఫండ్స్, శ్రీవాణి ట్రస్ట్ ఫండ్స్ ద్వారా నిధులు సేకరించి అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.



# కడియం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లో రెండో రోజు కొనసాగుతున్న ఏసిబి సోదాలు

**-భారీగా బయటపడుతున్న అవకతవకలు**



కడియం, **తెలంగాణ ముచ్చట్లు** : కడియం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై గత కొంత కాలంగా అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి . అలాగే ప్రస్తుత సబ్ రిజిస్ట్రార్ ఈ .లక్ష్మి కూడా తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈమె పై పలు పత్రికల్లో రక రకాల ఆరోపణల్లో కూడిన కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం ఎసిబి డిఎస్పి కిషోర్ కుమార్ ఆయన సిబ్బందితో కలిసి రెండవ రోజైన శుక్రవారం కూడా సోదాలు కొనసాగించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ సబ్ రిజిస్టర్ డిఐజి జిల్లా ఆడిటర్ సమక్షంలో రికార్డులను పరిశీలించామని తెలిపారు. (అండర్ వాల్యూ రిజిస్ట్రేషన్) ఆస్తి యొక్క విలువ ధర కంటే తక్కువ ధర చూపించి పది డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేయడం కారణంగా ప్రభుత్వానికి సుమారుగా రెండు కోట్ల 63 లక్షల రూపాయలు నష్టం వాటిలినట్టు గుర్తించామన్నారు. గతంలో కూడా తక్కువ ధర చూపించి రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా సుమారు 95 లక్షల 45 వేల రూపాయలు ప్రభుత్వానికి నష్టం వాటిల్లినట్టు గుర్తించడం జరిగిందన్నారు.అలాగే 2025 సంవత్సరంలో సరైన డాక్యుమెంటు ఆధారాలు లేకుండా 911 రిజిస్ట్రేషన్లు జరిగినట్లు కూడా గుర్తించామనీ ఆయన తెలిపారు.



# మృతి చెందిన వైసీపీ కుటుంబాల్ని పరామర్శించిన పూల శ్రీనివాస్ రెడ్డి

**-కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన- పూల శ్రీనివాస్ రెడ్డి**

కదిరి (శ్రీ సత్యసాయి జిల్లా): కదిరి మండలం మొటికిపల్లి గ్రామానికి చెందిన వైసిపి నేత అక్కుల్ రెడ్డి కొద్ది రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి సంతాపం తెలియజేసి కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన వైసిపి నేత తిరుమల్ రెడ్డి కుమారుడు వేణుగోపాల్ రెడ్డి కొద్ది రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి సంతాపం తెలియజేసి, కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. అంతేకాకుండా మొటికిపల్లి గ్రామానికి చెందిన సి.నారాయణ ఇంటినందు దొంగలుపడి ఇంటిలోని నగదు ఇతర సామాన్లు దొంగలించారు.వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం వైసీపీ నాయకులు ద్వారా తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి, కుటుంబ సభ్యుల్ని పరామర్శించి తక్షణ అవసరాలకోసం 15000/- (పదిహేను వేలు) రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలును ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి





కనిగిరి, జనవరి 30,**తెలంగాణ ముచ్చట్లు**:కూటమి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు మేని పె స్టులో ఇచ్చిన హామీ పైన 12వ పిఆర్సి కమిటీ ఏర్పాటు 30% మధ్యంతర వృత్తి సిపిఎస్, రద్దు ఓ పి ఎస్ అములు సకాలంలో డిఏలు విడుదల చేయుట పెన్షనర్లకు బకాయిలు చెల్లించుట మొదలగు హామీలను అమలు చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్ టి యు ఏపీ కనిగిరి మండల శాఖ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి లు తుమ్మా వెంకటేశ్వరరెడ్డి, ప్రసన్నాంజనేయులు, ఆధ్వర్యంలో కనిగిరి జోన్ ఎస్ టి యు నాయకులు కనిగిరి తాసిల్దార్ ఎన్ విజయలక్ష్మి, ని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ దొడ్డ తిరుపతిరెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు ఎం శ్రీలత, టి గురవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ దస్తగిరి, జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎస్ మురళీమోహన్, మహిళా కన్వీనర్ పి అనురాధ, మహిళా ఉపాధ్యాయులు సరస్వతి, రేష్మ, జుబీ ద, రమణమ్మ, విజయలక్ష్మి, మాధవి,అనంతలక్ష్మి, ఎంవి లక్ష్మమ్మ మొదలగు వారు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ వర్ధంతి

జగ్గయ్యపేట: జనవరి 30 : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బంగారు కొట్ల సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



# మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన పూల శ్రీనివాస్ రెడ్డి

కదిరి (శ్రీ సత్యసాయి జిల్లా), **తెలంగాణ ముచ్చట్లు**: కదిరిలోని మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్ రెడ్డిని శుక్రవారం వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి. అనంతరం నియోజకవర్గ ప్రస్తుత రాజకీయాలపై చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బత్తల వెంకటరమణ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పొన్నూరులో మహాత్మా గాంధీ 78వ వర్ధంతి






(పొన్నూరు,**తెలంగాణ ముచ్చట్లు**: గుంటూరు జిల్లా,పొన్నూరు శుక్రవారం మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా నిడుబ్రోలు జడ్పీ పాఠశాలలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పవిత్ర స్మృతి పరిరక్షణ సమితి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తాటికొండ వెంకట శివరామకృష్ణ ,ఆర్య వైశ్య మహాసభ కార్యదర్శి బాపనపల్లి లక్ష్మీ ప్రభాకర్ ప్రసాద్ రావు ,పట్టణ అధ్యక్షులు తాటికొండ ఉమామహేశ్వరరావు, కార్యదర్శిగా జవ్వాజి వెంకట సత్యనారాయణ,మద్దాలి నాగేశ్వరరావు, కొమ్మురీ భీమేశ్వర రావు ,కర్నాటి వెంకటేశ్వర్లు ,తాత ప్రసాద్ ,జిల్లా పరిషత్ మాస్టర్ తాటి కొండ జగన్ ,మాజీ భావిరిశెట్టి వెంకటేశ్వర్లు ,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు...!

# మహాత్మ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివి

**- మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**



కనిగిరి, జనవరి 30,**తెలంగాణ ముచ్చట్లు** :సత్యం,అహింస,ధర్మాన్ని ఆయుధంగా మలుచుకొని అఖండ భారతానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయుడు జాతిపిత మహాత్మగాంధీ అని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం కనిగిరి మున్సిపల్ కార్యాలయంలోని మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించ్చారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్మాట్లాడుతూ భారత జాతిపిత,అహింసా ఉద్యమ నాయకుడు మహాత్మా గాంధీ అని ఆయన కొనియాడారు.గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్క పౌరుడు విధిగా పాటించ్చాలన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీజీ ఎన్నో పోరాటాలు సాగించారన్నారు.

# సీఎం చంద్రబాబు కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల



(పొన్నూరు,**తెలంగాణ ముచ్చట్లు** :గుంటూరు జిల్లా,గవర్నమెంట్ హాస్పిటల్ నందు శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన డా. కానూరి- జింకానా మాతా శిశు వైద్యాలయం ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు కు హెలిప్యాడ్ వద్ద పొన్నూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసనసభ్యులు ,సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు ప్రారంభోత్సవ కార్యక్రమానికి తరలి వెళ్లారు...!





# హక్కుల సాధన కోసం ఎస్ టి యు ఆందోళన

(పొన్నూరు,**తెలంగాణ ముచ్చట్లు** :గుంటూరు జిల్లా,పొన్నూరు ఎస్ .టి .యు పొన్నూరు మండల పట్టణ శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్లకు సంబంధించిన 12వ పిఆర్సి కమిటీ ఏర్పాటు , పెండింగ్లో ఉన్న డి ఏ ల విడుదల ,డి .ఎ బకాయిల చెల్లింపు సిపిఎస్ రద్దు తదితర అంశాల సాధనకు చేపట్టిన దశల వారి ఉద్యమంలో భాగంగా పొన్నూరు తహసిల్దార్ జియా వుల్ హక్ కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఆర్థిక కార్యదర్శి బి హనుమంత ప్రసాద్, బాపట్ల జిల్లా మైనార్టీ కన్వీనర్ ముజాఫర్ జానీ , షేక్ నయీమ్, నల్లమోతు కోటేశ్వరావు, సూరిశెట్టి శ్రీనివాసరావు ,బి. రామా రావు,ఎ.ఆర్.ఎస్ నగేష్, పి. రవికుమార్ ,కె రమేష్ , జె శ్రీనివాసరావు ,ఏ.వీర వర్ధన్, పి ఉషారాణి జి పద్మజ బి సునీత, టీవీ చలపతిరావు పొన్నూరు మండల పట్టణంలో పనిచేయుచున్న పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు...!



# చెవిరెడ్డి స్వాగతం పలికిన దద్దాల

కనిగిరి, జనవరి 30,**తెలంగాణ ముచ్చట్లు**:వైఎస్సార్సీపీ ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లి ఒంగోలు విచ్చేసిన సందర్భంగా లికనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ లి ఆయనకు పూల బొకే అందజేసి సాదర స్వాగతం పలికారు...అనంతరం ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నియోజకవర్గం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి కార్యక్రమం

## - మహాత్ముని ఆశయాలు నేటి తరానికి ఆదర్శం ప్రిన్సిపాల్ - జి. బాల మోహన్ రావు

మేడికొండూరు,**తెలంగాణ ముచ్చట్లు**: మేడికొండూరు మండల పరిధిలోని సిరిపురం లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, కళాశాల ప్రిన్సిపాల్ జి. బాల మోహన్ రావు ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది, మరియు విద్యార్థిని, విద్యార్థులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, పూలు జల్లి ఆయనకు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ప్రపంచంలోని దేశాలలో మహాత్మా గాంధీ గూర్చి తెలియని వారు ఉండరని, అహింసావాదముతో కఠినమైన లక్ష్యాన్ని సాధించవచ్చు అని, బ్రిటిష్ వారి వలసవాదుల శర నుండి అఖండ భారతావనికి విముక్తిని సాధించిన మహా నేత జాతిపిత మోహన్ దాస్ కర్మ చంద్ గాంధీ అని గుర్తు చేశారు. ఈరోజు మన భారతదేశం మొత్తం ఆయనను స్మరించుకుంటూ ఆయనకు ఘన నివాళు లర్పిస్తారని గుర్తు చేశారు. మహాత్ముని ఆశయాలు నేటి తరానికి ఆదర్శమని, అహింస సత్యము, త్యాగం అనే ఆయుధాలతో ప్రపంచానికే దిశా నిర్దేశం చేసిన మహానీయుడని, ఆయన బోధించిన విలువలను నేటి యువత ఆచరించటం మంచిదని తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు రమేష్ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో గాంధీజీ సిద్ధాంతాలు మరింత విలువలతో కూడినవని, సామాజిక సమానత్వం, శాంతి, నైతిక విలువల స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో,డిప్యూటీ ఎంపీడీవోలను సత్కరించిన ఎమ్మెల్యే ఆనందబాబు





అమృతలూరు **తెలంగాణ ముచ్చట్లు** : బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం అమృతలూరు మండల ఎంపీడీవో,బి.మారుతి శేషమాంబ,డిప్యూటీ ఎంపీడీవో, జొన్నలగడ్డ వినయ బాబు లను మండల కేంద్రం అమృతలూరులో వేమూరు ఎమ్మెల్యే,నక్కా ఆనందబాబు సత్కరించారు.అమృతలూరు ఎంపీడీవో,డిప్యూటీ ఎంపీడీవోలను జిల్లా కలెక్టర్,వి. వినోద్ కుమార్,జెసి,భావన వశిష్ఠ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని బాపట్ల పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అధికారులుగా ఎంపిక చేస్తూ ప్రశంస పత్రాలు అందజేశారు.



# జిల్లాలో క్షేత్ర స్థాయిలో నెలకొని ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

## - ప్రకాశం జిల్లా.జాయింట్ కలెక్టర్. కల్పనా కుమారి

ఒంగోలు జనవరి 30**తెలంగాణ ముచ్చట్లు** : ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టరుగా శుక్రవారం ఉదయం ఆమె బాధ్యతలు చేపట్టారు. తొలుత జిల్లా రెవెన్యూఅధికారి.బి. చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, ఇతర రెవెన్యూ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా. హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దల ఆశీర్వచనాల మధ్య జిల్లా జాయింట్ గా కల్పనా కుమారి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, మీడియా తో మాట్లాడుతూ, శుక్రవారం జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని, ప్రకాశం జిల్లాకు జాయింట్ కలెక్టర్ గా రావడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో క్షేత్ర స్థాయిలో నెలకొని ఉన్న భూ సమస్యలు, రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు పురోగతిపై ప్రత్యేక శ్రద్ద చూపడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమాల అమలులో ఏవైనా సమస్యలు వుంటే సంబంధిత శాఖల అధికారులు స్వయంగా నా దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యల పరిష్కారం పై దృష్టి సారించడం జరుగుతుందని వివరించారు.అనంతరం పలువురు జిల్లాస్థాయి అధికారులు, ఉ ద్యోగులు జాయింట్ కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# జాబ్ మేళాకు 65 మంది ఎంపిక




కనిగిరి, జనవరి 30, **తెలంగాణ ముచ్చట్లు**: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కార్యాలయం వారి సంయుక్త ఆధ్వర్యంలో , ప్రభుత్వ డిగ్రీ కళాశాల-కనిగిరి నందు జాబ్ మేళా నిర్వహించడం జరిగినది. ఈ జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలైన,హెటిరో ల్యాబ్స్ , యస్ .బి .ఐ క్రెడిట్ కార్డ్స్ ,ప్రీమియర్ ఎనర్జీస్ ప్రవేట్ లిమిటెడ్ ,అపోలో ఫార్మా ,కృష్ణ పట్నం పోర్ట్ మొదలైన ప్రతినిధులు హాజరవడం జరిగింది. ఈ కంపెనీలకు 178మంది హాజరుకాగా వారిలో 65మంది కంపెనీలకు ఎంపిక అవడం జరిగిందని జిల్లా నైపుణ్యాభివృద్ధి రవితేజ యాదవ్ తెలియజేశారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ - జడ ఉషా రాణి మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి సంస్థ వారు నిర్వహించే జాబ్ మేళా లను శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, అదే విధంగా హాజరైన యువత అందరూ వారి వారి విద్యార్హత వారి అనుభవాన్ని బట్టి ఉద్యోగాలు పొంది మంచి అత్యుత్తమైన స్థానాలు పొందాలని ఇటువంటి జాబ్ మేళాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్ - శ్రీనివాస్ బీగాల ,కళాశాల ప్లేస్మెంట్ మరియు ఇంటర్షిప్ ఇంచార్జ్- బాలకృష్ణ , యంగ్ ప్రొఫెషనల్ ఈ. రమేష్ , సీడాప్ ప్లేస్మెంట్ కోఆర్డినేటర్-అజయ్ ,స్కిల్ హబ్ కోఆర్డినేటర్ బెనర్జీ బాబు ,నాథన్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# వికసిత్ భారత్ జీ ఆర్ ఏ ఎం జి ఉపాధి పథకం రద్దుకు ఉపాధి కూలీల పోరాటం

పెనుగొండ, జనవరి 30**తెలంగాణ ముచ్చట్లు**:పెనుగొండ: మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ జీ ఆర్ ఏ ఎం జి ఉపాధి పథకంను రద్దు చేయాలని, స్థానికంగా మాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కొనసాగించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేస్తూ పెనుగొండ మండలంలో ఉపాధి కూలీలు పలుచోట్ల ప్రతిజ్ఞ చేశారు.కూలీలు, నూతన పథకాన్ని రద్దు చేసే వరకు నిరంతర పోరాటం చేయమని స్పష్టం చేశారు. ఈ సందర్భంలో సిపిఎం పార్టీ పెనుగొండ మండల కార్యదర్శి షేక్ పాదుషా మాట్లాడుతూ, ఈ నెల 2వ తేదీన గ్రామ సచివాలయం వద్ద వినతి పత్రాలు సమర్పిస్తామని, ఐదో తేదీన మండల కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించబడుతుందని, 12వ తేదీన అఖిల భారత స్థాయి సమ్మెలో వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనుతారని తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU TELTEL12273 తెలుగు దిన పత్రిక





## కిర్లంపూడి శ్రీ సూర్యరామ థియేటర్లో 'జగన్నాథ్' మూవీ విడుదల సందర్బంగా అభిమానుల హంగామా

### -సూపర్ హిట్ అంటున్న ప్రేక్షకులు

### -నిర్మాతల్లో ఒకరైన మదినే దుర్గారావుకి పలువురు అభినందనలు

కిర్లంపూడి,**తెలంగాణ ముచ్చట్లు** : భరత్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్లో భరత్,మదినే దుర్గారావు,కింగుబాబు రాజు తదితరులు నిర్మించిన జగన్నాథ్ మూవీ కాకినాడ జిల్లా కిర్లంపూడి శ్రీ సూర్య రామ థియేటర్లో విడుదలై పాజిటివ్ టాక్ సొంతం చేసికోంది.సంతోష్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ద్వారా రాయలసీమ భరత్ హీరోగా వెండితెరకు పరిచయం అయ్యారు.నిర్మాతల్లో ఒకరైన మదినే దుర్గారావు ఆధ్వర్యంలో శ్రీ సూర్య రామ థియేటర్ వద్ద జగన్నాథ్ మూవీ విడుదల సందర్భంగా అభిమానులు హంగామా చేశారు.ఈ సందర్భంగా కింగ్ బాబు రాజు మాట్లాడుతూ రాయలసీమ భరత్ ఎంతో కష్టపడి ఈ సినిమా నిర్మించడంతో పాటు అద్భుతంగా నటించారని,సినిమా చాలా బాగుందని,ముఖ్యంగా యువతకు సందేశాత్మక చిత్రమని తెలిపారు.పత్రి రమణ మాట్లాడుతూ మంచి కంటెంట్ తో సినిమాలు తీస్తే ప్రేక్షకులు ఆదరిస్తారని జగన్నాథ్ సినిమా ద్వారా రుజువైందన్నారు. ప్రతి ఒక్కరూ అద్భుతంగా నటించిన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకి నచ్చుతుందన్నారు.మా ప్రాంత వాసి అయిన నిర్మాత మదినే దుర్గారావు,హీరో రాయలసీమ భరత్ నాలుగేళ్ల పడ్డ కష్టానికి జగన్నాథ్ సినిమా హిట్ అవ్వడం శుభ పరిణామం అన్నారు.

## ఘనంగా ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 78వ వర్ధంతి వేడుకలు



కాకినాడ జిల్లా/ జగ్గంపేట జనవరి 30:**తెలంగాణ ముచ్చట్లు** :స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద ఆర్యవైశ్య సేవా సంఘం, వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ముఖ్యఅతిథిగా హాజరై గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంస్మరణ సభలో కొత్త కొండబాబు మాట్లాడుతూ గాంధీజీ బోధనలైన సత్యం, అహింస, శాంతి, సేవ అనే నినాదాలు ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో పాటించాలని ఆకాంక్షించారు. గాంధీజీ కలలుగన్న స్వరాజ్య స్థాపనకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్రపు బాబు, కొత్త శ్రీరామకృష్ణ (రాము), బోండా వీరసత్య, వి. నాగసత్య, వి శ్రీరామ్మూర్తి, నిట్టల శ్రీనివాస్, మతంశెట్టి నారాయణ, ఎం లావణ్య, బొండాడ జగన్, కంచర్ల బాబు, ఉద్దగిరి కామేష్, మాతంశెట్టి సాయిబాబా, పాబోలు స్వామి, కొత్త వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాట్లో ప్రతిభ కనబరిచిన తణుకు శ్రీ చైతన్య

తణుకు, జనవరి 30:దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పోటీ పరీక్షలలో నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ పరీక్షలో తణుకు శ్రీ చైతన్య విద్యార్థులు సత్తా చాటారు. 9 మంది విద్యార్థిని విద్యార్థులు 1000 రూపాయలు చొప్పున బహుమతులు అందుకున్నారు. వీరికి నగదు బహుమతితోపాటు బంగారు పతకము, ప్రశంసా పత్రములను సత్తా చాటిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలప్రధానోపాధ్యాయురాలు నాగరజినిఅందజేశారు.ప్రధానోపాధ్యాయురాలు నాగరజిని మాట్లాడుతూ అద్భుతమైన పోటీ తత్వాన్ని కలిగే విధంగా శ్రీ చైతన్య కరికులం తీర్చిదిద్దబడిందని, దానిని ప్రతి ఒక్కరు వినియోగించుకొని విజయం సాధించారని తెలియజేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థులలో50శాతం మందిబంగారు పతకాలు సాధించారని, ఇందుకుసహకరించినఉపాధ్యాయులకుతల్లిదండ్రులకుఅభినందనలుతెలియజేశారు.



## మధురపూడి విమానాశ్రయంలో మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికిన

## జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఎంపీలు సానా సతీష్, హరీష్ బాలయోగి, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

జగ్గంపేట,**తెలంగాణ ముచ్చట్లు** : కాకినాడలో మంత్రి నారా లోకేష్ పర్యటన సందర్భంగా ప్రత్యేక విమానంలో రాజమండ్రి మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్నారు.ఘన స్వాగతం పలికిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఎంపీలు సానా సతీష్, హరీష్ బాలయోగి, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఈ సందర్భంగా నారా లోకేష్, జ్యోతుల నవీన్ ఆప్యాయంగా పలకరించుకుని ప్రమాణ స్వీకార ఏర్పాట్లు ఎంతవరకు వచ్చాయి అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాకినాడ చేరుకుని జేఎన్ టీయూ హాస్టల్ భవనం, కోరమాండల్ ఆసుపత్రిని ప్రారంభించారు. అలాగే పార్టీ నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించి, విద్యా, వైద్య మరియు రాజకీయ సమీకరణాలకు దిక్సూచిగా మారనున్నారు. లోకేష్ ఈ పర్యటనలో భాగంగా విద్యార్థులతో ముచ్చటించే అవకాశం కూడా ఉంది. అలాగే కాకినాడ రూరల్ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో పాల్గొననున్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం

### - నివాళులర్పించిన వాసవి జాగృతి క్లబ్ నాయకులు





కారంపూడి,**తెలంగాణ ముచ్చట్లు** : పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర వామ్ మహాసభ, వాసవి జాగృతి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా గాంధీ విగ్రహానికి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలదండలు వేసి కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించారు ఇంటర్నేషనల్ వాసవి జాగృతి క్లబ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ భవిరిశెట్టి రామారావు, క్లబ్ అధ్యక్షులు కరాలపాటి ఆదినారాయణ,వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలను కొనియాడారు సత్యం, అహింస సిద్ధాంతాలతో బ్రిటిష్ పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన జాతిపిత అని దక్షిణాఫ్రికాలో వర్ణవివక్షకు వ్యతిరేకంగా పోరాడి, భారత్‌కు తిరిగొచ్చాక సహాయ నిరాకరణ, సత్యాగ్రహం, ఉప్పు సత్యాగ్రహం (దండి యాత్ర) వంటి ఉద్యమాల ద్వారా ప్రజలను ఉత్తేజపరిచారు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి క్లబ్ ప్రధాన కార్యదర్శి కర్నాటి మహేష్, దేవస్థాన అధ్యక్షులు మద్దు హనుమంతరావు, నగరేశ్వర స్వామి ధర్మకర్త యక్కల శ్రీనివాసరావు , ఆర్యవైశ్య సంఘం నాయకులు వూటుకూరి రాము, అయినవోలు నరసింహారావు,కొమ్మూరి కిషోర్ , ఆర్యవైశ్య మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







## కనిగిరికి చేరుకున్న రైలు

కనిగిరి,జనవరి 30,**తెలంగాణ ముచ్చట్లు** : నడికుడిశ్రీ కాళహస్తిరైల్వే బ్రాడ్ గేజ్ లైన్ కనిగిరికి పూర్తి కావడంతో వచ్చిన రైలు ఎన్నో ఏళ్ల కలఇన్నాళ్ల నిరీక్షణ ఈ రోజు నిజమైన ఆనందం అంటూ సంతోషం వ్యక్తం చేసి రైల్వే స్టేషన్ వద్ద సంబరాలు హాజరైన ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కనిగిరి రైల్వే స్టేషన్ లో తిరునాళ్లను తలపించేలా హాజరైన ప్రజలు



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ -- మంత్రి సుభాష్

### – ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి సుభాష్

రామచంద్రపురం, **తెలంగాణ ముచ్చట్లు** :– ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ నిర్వహించి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను నేరుగా మంత్రికి వివరించగా, ఆయన ఓర్పుతో విని, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని మంత్రి స్పష్టం చేస్తూ, కార్మికులు, పేదలు, సామాన్యుల సమస్యలు ఎక్కడ పెండింగ్‌లో ఉండకూడదని అన్నారు. అర్జీలపై నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలతో ప్రత్యక్ష సంభాషణ ద్వారానే సుపరిపాలన సాధ్యమని మంత్రి పేర్కొన్నారు. ప్రజా దర్బార్ ద్వారా వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి న్యాయం చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదవ మహాసభ మార్కాపురం జిల్లా అధ్యక్షులు గా యనమల





కనిగిరి, జనవరి 30, **తెలంగాణ ముచ్చట్లు** :అఖిల భారత యాదవ మహాసభ మార్కాపురం జిల్లా అధ్యక్షులుగా యనమల రమణ య్య యాదవ్ జగన్ నియమితులయ్యారు. ఈనెల విజయవాడ లో అఖిల భారత యాదవ మహాసభ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు చింకా నారాయణ రావు యాదవ్ చేతులమీదుగా యనమల రమణయ్య యాదవ్ నియామక పత్రం అందుకున్నారు.

# ఆరోగ్యం



## సమ్మర్ వచ్చిందని కొబ్బరినీళ్లు తాగుతున్నారా? ఈ విషయం తెలుసుకోకుంటే మరణమే!

మిగతా సీజన్ లతో పోల్చితే సమ్మర్ లోనే ఎక్కువగా కొబ్బరినీళు తాగుతుంటారు. వేసవికాలం మొదలైందంటే చాలు ఇక డైలీ ఒక లీటరు కొబ్బరినీళ్లు తాగేటోళ్లు బోలెడు మంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి, పోషకాలను తిరిగి నింపడానికి నీటితో పాటు ఆరోగ్యకరమైన పానీయాలు తాగడం చాలా ముఖ్యం. వాస్తవానికి కొబ్బరి నీరు ఆరోగ్యం, హైడ్రేషన్ కోసం ఒక అద్భుతమైన సహజ పానీయం. వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తాయి, అలసట,బద్ధకం పెరుగుతాయి. చాలా మంది హీట్ స్ట్రోక్ తో కూడా బాధపడుతుంటారు. కొబ్బరి నీళ్లు శరీరాన్ని డిహైడ్రేట్ కాకుండా కాపాడుతాయి. అంతేకాకుండా వేడిని తగ్గించి శరీరాన్ని చల్లబరుస్తాయి.

రెండు రకాలు కొబ్బరికాయలు 2 రకాలుగా ఉంటాయి. ఒకటి చిన్న కొబ్బరికాయలు,రెండోది పెద్ద కొబ్బరికాయలు. చిన్న కొబ్బరికాయల్లో ఎక్కువ నీరు ఉంటుంది, అయితే పెద్ద కొబ్బరికాయల్లో ఎక్కువ కొబ్బరి గుజ్జు ఉంటుంది. వీటిలో కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి అత్యంత ప్రయోజనకరమైనవి. కొబ్బరి నీళ్లలో క్యాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ సి, ప్రోటీన్, సోడియం, ఫాస్ఫరస్, ఎలక్ట్రోలైట్లు సమృద్ధిగా ఉంటాయి. అంతేకాదు కొబ్బరి నీళ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ బి- 2, విటమిన్ బి 3 కూడా ఉంటాయి.

కొందరికి మాత్రమే వాస్తవానికి కొబ్బరి నీళ్లు అనేక ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన నేచురల్ డ్రింక్ అయినప్పటికీ ఇది అందరికీ సరైనది కాదని నిపుణులు తెలిపారు. కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవాళ్లు కొబ్బరి నీరు ఎక్కువగా తాగితే సమస్యలు ఎదుర్కోవడం గ్యారెంటీ అని చెబుతున్నారు. మూత్రపిండాల సమస్యలు, లో బీపీ, షుగర్, కొబ్బరి అలెర్జీలు ఉన్నవారు కోకోనట్ వాటర్ జోలికి పోకపోవడమే మంచిదంటున్నారు. వీళ్లు కోకోనట్ వాటర్ తాగకపోవడమే మంచిది -డయాబెటిస్ పేషెంట్లు కొబ్బరినీళ్లు ఎక్కువగా తాగకూడదు. కొబ్బరి నీళ్లలో సహజంగానే చక్కెర ఉంటుంది. అయితే, ఎక్కువగా తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు మితంగా మాత్రమే తాగాలి. -లో బీపీ లేదా హైపోటెన్షన్ ఉన్నవారు కొబ్బరినీళ్లు తాగకూడదు. కొబ్బరి నీళ్లలో రక్తపోటును తగ్గించే గుణాలు ఉన్నాయి. లో బీపీ ఉన్నవారు లేదా హై బీపీ మెడిసిన్స్ వాడుతున్నవాళ్లు కొబ్బరినీళ్లు తాగితే తలనొప్పి, తిమ్మిరి, అలసట వంటి సమస్యలను ఎదుర్కొంటారు.- మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు కొబ్బరి నీళ్లు తాగకూడదు. కొబ్బరి నీళ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు శరీరంలో పొటాషియం నిల్వలను తగ్గించలేకపోతే అది హైపర్‌కలేమియా సమస్యకు దారితీస్తుంది. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

## మధురై స్పెషల్ పులిహోర..






మనదేశంలోని చాలా టెంపుల్స్ లో ప్రసాదంగా పులిహోర అందిస్తారు. అయితే తమిళనాడు రాష్ట్రంలోని మధురైలోని ఫేమస్ మీనాక్షీసుందరేశ్వర్ ఆలయంలో ప్రసాదంగా ఇచ్చే పులిహోర టేస్ట్ మాత్రం నెక్ట్స్ లెవల్లో ఉంటుంది. ఇలాంటి పులిహోర ఇదివరకెప్పుడూ తినలేదు అనిపించడం పక్కా. అంత కమ్మగా ఉంటుంది. దీనిని మీ ఇంట్లోనే తయారుచేసుకోవాలంటే ఏమేం పదార్థాలు కావాలి, తయారీ విధానం ఇక్కడ చూడండి.

మధురై స్పెషల్ పులిహోర తయారీకి కావాల్సిన పదార్థాలు బియ్యం-400 గ్రాములు చింతపండు-80 గ్రాములు వేరుశెనగపప్పు- అర కప్పు మెంతులు-1 టీస్పూన్ ధనియాలు- 1 టేబుల్ స్పూన్ నల్ల నువ్వులు- 1 టేబుల్ స్పూన్ మిరియాలు- 1 టేబుల్ స్పూన్ నువ్వుల నూనె ఎండుమిర్చి-7 ఆవాలు-అర టేబుల్ స్పూన్ మినపగుళు - 1 టేబుల్ స్పూన్ పచ్చి శెనగపప్పు-1 టేబుల్ స్పూన్ ఉప్పు-1 టేబుల్ స్పూన్ పసుపు-పావు టీస్పూన్ ఇంగువ-1టీస్పూన్ కరివేపాకు

మధురై స్పెషల్ పులిహోర తయారీ విధానం -ముందుగా రెండు కప్పుల బియ్యం శుభ్రంగా కడిగి కుక్కర్ లో వేసి ఇందులో నాలుగు కప్పుల నీళ్లు పోసి 1 గంటసేపు నానబెట్టండి. -తర్వాత అందులో స్పూన్ ఆయిల్ వేసి మూతపెట్టి మీడియం మంట మీద మూడు విజిల్స్ వచ్చేదాకా ఉడికించుకోండి. -తర్వాత చింతపండుని ఓ బౌల్ లో వేసి అందులో వేడినీళ్లు పోసి అరగంట సేపు నానబెట్టండి. -అరగంట తర్వాత చేతిలో గుజ్జు అంతా పిండుకొని ఓ జాలిపెట్టి వడకట్టుకోవాలి. చింతపండు గుజ్జు మరీ పలుచగా ఉండకూడదు,మరీ చిక్కగా ఉండకూడదు. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో నూనె లేకుండానే పల్లీలు వేయించి పక్కనపెట్టుకోండి. పూర్తిగా చల్లారిన తర్వాత పొట్టు తీసేసి ఉంచండి. -ఇప్పుడు అదేపాన్ లో 1 టీస్పూన్ మెంతులు వేసి సగం వరకు వేగిన తర్వాత ఇందులోనే మిరియాలు, ధనియాలు, నల్ల నువ్వులు వేసి వేయించి ఓ గిన్నెలోకి తీసుకొని పక్కనపెట్టుకోవాలి.

-ఇప్పుడు స్టవ్ మీద పాన్ లో 6 టేబుల్ స్పూన్ల నువ్వుల నూనె వేడిచేసి అందులో ఎండుమిర్చి వేయించి పక్కనపెట్టుకోండి. ఇప్పుడు అదే నూనెలో మినపగుళ్లు, ఆవాలు, పచ్చిశెనగపప్పు వేసి వేయించి అందులో రెండు ఎండుమిర్చిలను తుంపి ముక్కలు, రెండు రెబ్బల కరివేపాకు వేసి స్టవ్ ఆఫ్ చేసేయండి. ఈ మొత్తాన్ని ఆయిల్ తో సహా తీసి ఓ బౌల్ లో వేసి పెట్టుకోండి. -ఇప్పుడు అదే పాన్ లో పక్కన ఉంచుకున్న చింతపండు గుజ్జు మొత్తం పోసేయండి. ఇందులో ఉప్పు,పసుపు, 2 టేబుల్ స్పూన్ల ఆయిల్ వేసి మధ్య మధ్యలో కలుపుకుంటూ అది కొంచెం చిక్కబడేంత వరకు మీడియం మంట మీద ఉడికించుకోవాలి. -ఇప్పుడు మిక్సీ గిన్నెలో వేయించిన ఎండుమిర్చి వేసి కొంచెం బరకగా గ్రైండ్ చేసి ఈ పొడిని ఓ గిన్నెలోకి తీసుకొని పక్కన ఉంచుకోండి. -తర్వాత మిక్సీగిన్నెలో వేయించిన ధనియాలు, మెంతులు, నువ్వులు, మిరియాలను వేసి వాటిని మెత్తగా గ్రైండ్ చేసి గిన్నెలోకి తీసుకొని పక్కనపెట్టుకోండి. -తర్వాత ఉడికించిన అన్నాన్ని పులిహోర కలిపే పల్లెంలో వేసి అందులోనే రెండు రెమ్మల కరివేపాకు, వేయించి పొట్టు తీసిన పల్లీలు వేసి బాగా కలిసేలా కలుపి కొంచెం చల్లారనివ్వాలి. -తర్వాత చింతపండు గుజ్జు ఉడికిన తర్వాత అందులో గ్రైండ్ చేసి గిన్నెల్లో ఉంచిన పొడులు, ఇంగువ కూడా వేసి కలపాలి. తర్వాత ఇందులో ముందుగా గిన్నెలో రెడీ చేసి ఉంచి పోపును కూడా చింతపండు గుజ్జులో వేసి కలిపి ఆయిల్ సపరేట్ అయ్యి పైకి తేలేంతవరకు ఉడికించుకోవాలి. -తర్వాత దీన్ని అన్నంలో వేసి కలపడమే. అంతే మధురై స్పెషల్ పులిహోర రెడీ.

## మన పూర్వీకులు తిన్న ఆరోగ్యకరమైన స్వీట్ ఇదే అందుకే అంత ఎనర్జీ,ఎలా చేసుకోవాలంటే



ఇప్పుడంటే వందల రకాల స్వీట్లు అందుబాటులో ఉన్నాయి కానీ పూర్వకాలంలో కొన్ని రకాల స్వీట్లు మాత్రమే తరుచుగా తింటుండేవాళు. అది కూడా ఆరోగ్యకరమైన స్వీట్లు తినేవాళ్లు కాబట్టే వాళ్లకి రోగాలు కూడా తక్కువ ఉండేవి. కొండలు అయినా పిండి చేసేటంతటి బలం ఉండేది. అలాంటి ఆరోగ్యకరమైన పాతకాలం నాటి సంప్రదాయ స్వీట్ లలో తిమ్మనం ఒకటి. ఇది తింటుంటే ఎంత తిన్నాం అని కూడా ఆలోచించరు. నోట్లో ఐస్ క్రీమ్ లా కరిగిపోయే పాలకాలంనాటి ఆరోగ్యకరమైన తిమ్మనం స్వీట్ ని ఇంట్లోనే ఈజీగా తయారు చేసుకోడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

తిమ్మనం తయారీకి కావాల్సిన పదార్థాలు -బియ్యం -పచ్చి కొబ్బరి -బెల్లం -యాలకల పొడి -జీడిపప్పు -బాదంపపప్పు -పాలు -నెయ్యి -ఎండుద్రాక్ష

తిమ్మనం తయారీ విధానం -అరకప్పు అన్నం వండుకునే బియ్యాన్ని కడిగి గంట సేపు నానబెట్టండి.తర్వాత మిక్సీ గిన్నెలో గంటసేపు నానిన బియ్యం, 1 కప్పు పచ్చి కొబ్బరి ముక్కలు, అక కప్పు నీళ్లు పోసి మరీ మెత్తగా కాకుండా, మరీ రవ్వలా కాకుండా గ్రైండ్ చేసుకోవాలి. -తర్వాత స్టవ్ మీద కడాయి పెట్టి రెండున్నర కప్పుల పాలను మరిగించాలి.

## కశ్మీర్ స్పెషల్ రెసిపి.. తినాలంటే అదృష్టం ఉండాలి



పులావ్ లలో అనేక రకాలు ఉంటాయి. అందులో ఒకటి కశ్మీరీ పులావ్. కశ్మీర్ లో ఏ దిక్కుకు వెళ్లినా దొరికుతుంది ఈ పులావ్. కశ్మీరీ పులావ్ రుచికరమైన, పోషకమైన ఆహారం కూడా. కశ్మీరీ పులావ్ లో ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు,మినరల్స్ కలిగి ఉండి ఆరోగ్యానికి మంచి ప్రయోజనాను అందిస్తుంది. మన దగ్గర కూడా కొన్ని ప్రత్యేకంగా రెస్టారెంట్లలో లభిస్తుంటది. ప్రత్యేక సందర్భాలలో, వేడుకలలో వడ్డించడానికి ఇది ఫర్ఫెక్ట్ గా ఉంటుంది. మీ ఇంట్లోనే చాలా ఈజీగా ఈ టేస్టీ కశ్మీరీ వెజ్ పులావ్ ని ఎలా తయారు చేసుకోవాలో ఇక్కడ చూడండి.

కశ్మీరీ పులావ్ తయారీకి కావలసిన పదార్థాలు -1 కప్పు బాస్మతి బియ్యం -1/2 కప్పు డ్రై ఫ్రూట్స్ (కిస్మిస్, బాదం, జీడిపప్పు) -1/4 కప్పు నట్స్ (పిస్తా, వాల్ నట్స్) -1/4 కప్పు నెయ్యి -1 ఉల్లిపాయ -2 యాలకులు -2 లవంగాలు -1 దాల్చిన చెక్క ముక్క -1/2 టీస్పూన్ కుంకుమ పువ్వు -ఉప్పు.

కశ్మీరీ పులావ్ తయారీ విధానం -ముందుగా బాస్మతి బియ్యాన్ని 30 నిమిషాలు నానబెట్టండి. -తర్వాత ఒక గిన్నెలో డ్రై ఫ్రూట్స్, నట్స్ వేసి నీళ్లలో నానబెట్టండి. -ఇప్పుడు స్టవ్ మీద పాన్ పెట్టి నెయ్యి పోసి వేడి చెయ్యండి. వేడయ్యాక ఉల్లిపాయ చీలికలు వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించండి. -తర్వాత అందులో యాలకులు, లవంగాలు, దాల్చిన చెక్క ముక్క వేసి వేయించండి. -తర్వాత ఇందులోనే నానబెట్టిన బియ్యం వేసి కొన్ని నిమిషాలు వేయించండి. నీరు, ఉప్పు వేసి బాగా కలపండి. -పాన్ మూత పెట్టి మీడియం మంట మీద బియ్యం ఉడికే వరకు ఉడికించండి. -నీరు ఇంకిపోయిన తర్వాత నానబెట్టిన డ్రై ఫ్రూట్స్, నట్స్ వేసి కలపండి. -తర్వాత కుంకుమ పువ్వు వేసి కలపండి.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY BOLLEPAKA RAJESH,PRINTED AT AMULYA PUBLICATIONS & PRINTERS GRAPHICS,H-NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA,DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.“PUBLISHED AT H.NO: 2-19/1,VILLAGE & POST THATIKAYALA, DHARMASAGAR MANDAL,HANUMAKONDA DIST,TELANGANA STATE-506151.EDITOR : BOLLEPAKA RAJESH,RNI: TELTEL/2023/88710,“CELL:9493669669, MAIL ID:telanganamuchatlu.in@gmail.com,Website:telanganamuchatlu.in